నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ | గురువారం | 22,మే,2025



## ఆదర్శనీయులు ప్రకాశం పంతులు

**ఒంగోలు – నవభూమి :**ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శనీయులని, ఆయన బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఆంధ్రకేసరి 68వ వర్ధంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లోని ఆయన విగ్రహానికి కలెక్టర్ అన్సారియా, శాసనసభ్యులు దామచర్ల జనార్దన్. బీఎన్.విజయకుమార్, మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలోనూ, దేశాభివృద్ధిలోనూ ప్రకాశం పంతులు ఎంతో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషిచేద్దామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ ధైర్య సాహసాలకు ప్రతీక ప్రకాశం పంతులు అని అన్నారు. రాజకీయాలలో ఆయన నెలకొల్పిన విలువలు ఆదర్శనీయమని తెలిపారు. ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నా దానిని త్యాగం చేసి దేశం కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి ప్రకాశం పంతులు అని కీర్తించారు. ఈ సందర్భంగా ప్రకాశం పంతులు మునిమనుమడు టంగుటూరి సంతోష్‌ను సత్కరించారు. కార్యక్రమంలో డీఆర్వో చినఓబులేషు, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పసపుమయంగా మారిన పుట్టపర్తి

◆ అట్టహాసంగా కొనసాగిన పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ మినీ మహానాడు ◆ ఈ ఐదేళ్లలో ప్రజలకు శాశ్వత శుద్ధ తాగునీరు అందిస్తా ◆ పుట్టపర్తికి జూనియర్ కాలేజ్ తీసుకొస్తాం



**అనంత పురం మే 21 నవభూమి :**పుట్టపర్తిలో కొనసాగిన నియోజవర్గ టీడీపీ మిని మహానాడు పసుపుమయంగా సాగింది. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ స్వర్గీయ నందమూరి తారకరామారావు పేదల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపిస్తే ఆ లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దిశగా పాలన సాగిస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,టిడిపి ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు టీడీపీ కార్యకర్తలకు కొండంత పార్టీ బలం ,వారికి పూర్తి భరోసా,నమ్మకాన్ని కలిగించే కార్యక్రమం అన్నారు. పుట్టపర్తి లోని టీడీపీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పుట్టపర్తి నియోజకవర్గ మినీ మహానాడు లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. పుట్టపర్తి మినీ మహానాడు ఎంతో అట్టహాసంగా అంగరంగ వైభవంగా సాగింది. తొలుత ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, టీడీపీ పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ పుల్లయ్య, స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలూరువేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండా. ఆవిష్కరించి. జ్యోతి ప్రజ్వలన చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధే నా అజెండా అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలోనియోజకవర్గంలోని 193 చెరువులు రెండు రిజర్వాయర్లకు కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి పుట్టపర్తి ప్రాంతాన్ని ఉద్యాన హబ్ గా మారుస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నియోజవర్గ ప్రజలకు శాశ్వత శుద్ధ త్రాగునీరు ఏర్పాటుకు శాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకురావడానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారితో ప్రత్యేకంగా మాట్లాడినట్లు తెలిపారు. పరిశ్రమలు వస్తే ఈ ప్రాంతంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాల తో పాటు ప్రభుత్వ ఆసుపత్రిని తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తానని అందుకు తాను కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజా సంక్షేమం అభివృద్ధి తెలుగుదేశం పార్టీ లక్ష్యం అన్నారు. సమాజానికి ఎన్టీఆర్ సంక్షేమాన్ని అందిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కి రూపం ఇచ్చారని ఎన్టీఆర్ చంద్రబాబులు అభివృద్ధికి సంక్షేమానికి దిక్సూచిలు అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ఎన్టీఆర్ వారసత్వం ఆయన దీవెనలతో మంత్రి నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమానికి సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారి బాగోగులు చూస్తున్నారని పేర్కొన్నారు. ఏపీకి చంద్రబాబు అంటే ఒక బ్రాండ్ ఇమేజ్ అన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ తర్వాత దేశంలో అంతటి చరిష్మా పేరు ప్రఖ్యాతలు సాధించిన వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మచ్చలేని వ్యక్తిగా పాలన సాగిస్తున్నారని అన్నారు. అదరని బెదరని గుండె మన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సొంతం అన్నారు. దేశంలోనే కరుడు కట్టిన ఆర్థిక ఉగ్రవాది వైయస్ జగన్ అని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడి ఐదేళ్లపాటు ఇబ్బందులకు గురి చేశాడని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో నాతో సహా నియోజకవర్గంలో చాలామంది కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు గురిచేసారని మాజీ మంత్రి పల్లె పేర్కొన్నారు. రాబోయే నాలుగేళ్లలో పుట్టపర్తి అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అన్నదాతలకు ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ప్రజలు పల్లె కుటుంబంపై పెంచుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోమని అన్నారు.మీరు నాపై చూపిన అభిమానం మరువలేనిదని దానికి నిదర్శనమే గత 30 సంవత్సరాలుగా మా కుటుంబానికి మీరు చూపించిన ప్రేమఆప్యాయతలు ఆధార అభిమానులకు నిదర్శనమే ఎన్నికల్లో మా కోడలు పల్లె సిందూర ను గెలిపించి మా కుటుంబంపై మరింత బాధ్యతలు పెంచారని అన్నారు. మా కుటుంబం నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం ముందుండి సేవలు అందిస్తామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో



బాధ్యతగా పనిచేసి నియోజకవర్గాన్ని ఏపీలో అగ్రగామిగా నిలబెట్టేలా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పనిచేస్తారని నమ్మకం ఉందని తెలిపారు. టీడీపీ అంటే అభివృద్ధి. సంక్షేమానికి పెట్టిన కోటాని పార్టీ నేతలు, కార్యకర్తలు అదే స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రజలే దేవుళ్లుగా పనిచేస్తున్న ఏకైక రాజకీయపార్టీ తెలుగుదేశం అన్నారు. అన్న ఎన్టీఆర్. సంక్షేమాన్ని అందిస్తే.. సీఎం చంద్రబాబు అభివృద్ధిని రాష్ట్రానికి అందించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి కోటికి పైగా సభ్యత్వాలతో టీడీపీ పటిష్టంగా ఉందని, పుట్టపర్తి నియోజకవర్గంలో 60 వేల మందికి పైగా సభ్యత్వం తీసుకున్నారని పేర్కొన్నారు. కార్యకర్తల త్యాగాలు వెలకట్టలే నిదన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని కార్యకర్తల బలం ఒక్క టీడీపీకే సొంతం అన్నారు. కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలా అండదండలు అందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి సంక్షేమాన్ని నిరంతరం కొనసాగించేందుకు.కృషి చేస్తున్నట్లు మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ ,టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చూస్తే.. జగన్ రెడ్డి మాత్రం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని దోచేయాలని చూస్తారని గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు ఆంధ్రప్రదేశ్గా మార్చిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందని ప్రజలకు నిరంతరం. సేవలందించేందుకు ప్రభుత్వం వినూత్న రీతిలో మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు.అనంతరంమినీ మహానాడులో పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై తీర్మానం చేశారు.నియోజకవర్గంలో 193 చెరువులు నింపి హార్టికల్చర్ హబ్ గా మార్చడమే కాకుండా భూ సేకరణ చేసి ముప్పు ప్రాంత రైతులకు పరిహారం అందిస్తాం.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బొలిన కుమారి ప్రమాణస్వీకారం




**దెందులూరు మే 21 నవభూమి:**దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా రామారావుగూడెం గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బొలిన కామేశ్వరరావు సతీమణి బొలిన కుమారిని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, మంత్రి పార్థసారథి చింతలపూడి శాసనసభ్యులు రోషన్ బాబు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తెలుగు యువత దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు మోతుకూరి నాని బాబుల ఆధ్వర్యంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా బొలిన కుమారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రామారావుగూడెం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బొలిన కుమారికి శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా వైవాక సత్యనారాయణ ( రాజా) ప్రమాణస్వీకారం



**దెందులూరు మే 21 నవభూమి :**దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా కొత్తగూడెం పంచాయతీ సీతంపేట గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత , మాజీ ఎంపీటీసీ వైవాక సత్యనారాయణ రాజాను శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, మంత్రి పార్థసారథి చింతలపూడి శాసనసభ్యులు రోషన్ బాబు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తెలుగు యువత దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, క్లస్టర్ ఇంచార్జ్ పర్సా వెంకటరావు, మాజీ సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పర్వతనేని రామకృష్ణ, ఆధ్వర్యంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వైవాక సత్యనారాయణ రాజా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సీతంపేట గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నూతన దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ఎంపికైన రాజాకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పుసులూరి బాల వెంకట సత్య ప్రసాద్ ప్రమాణస్వీకారం



**దెందులూరు మే 21 నవభూమి :**దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా చల్ల చింతలపూడి గ్రామపంచాయతీ శివారు కొత్త కమ్మవారి గూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పుసులూరి బాల వెంకట సత్యప్రసాద్ ను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, మంత్రి పార్ధసారథి చింతలపూడి శాసనసభ్యులు రోషన్ బాబు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తెలుగు యువత దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు మోతుకూరి నాని బాబుల ఆధ్వర్యంలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పుసులూరి బాల వెంకట సత్యప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చల్ల చింతలపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు యువ నత పుసులూరి యుగంధర్ , తూంపాటి ఆంజనేయులు, నాగన్న బోయిన సత్యనారాయణ, ముమ్మడి మోహనరావు, పుసులూరి బోస్, పుసులూరి బుజ్జిబాబు, మోదుగుమూడి రాంబాబు, కమ్మ సీతారామయ్య, పలువురు టిడిపి నేతలు కొత్త కమ్మవారిగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు వేమన రాము గౌడ్ తోపాటు పలువురు పుసులూరి బాల వెంకట సత్యప్రసాద్ క శుభాకాంక్షలు తెలిపారు.

## మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న మాజీ మంత్రివర్యులు పసుపులేటి బాలరాజు



**మాడుగుల మే 21 నవభూమి** :మాడుగుల : మండలంలోని కోడూరు గ్రామం లో వేంచేసియున్న గ్రామ దేవత ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని మాజీ మంత్రివర్యులు పసుపులేటి బాలరాజు బుధవారం దర్శించు కున్నారు. ఈయనతో పాటుగా పిసిసి మాజీ అధ్యక్షులు సతీష్ వర్మ , మాజీ ఐటీ చైర్మన్ కొల్లి ప్రసాద్ రెడ్డి , సూరిబాబు అమ్మవారిని దర్శించు కున్నారు.వీరికి ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఘన స్వాగతం పలికి శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాయపురెడ్డి కొండలరావు , జల్లి హరిప్రసాద్ , పప్పల అర్జునరావు , జొన్న పిల్లి నాగరాజు , కలిమి గోపాల్ పోతిన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి ఉసురు తీస్తున్న కేంద్ర ప్రభుత్వం

◆ పది వారాలుగా బిల్లులు నిల్ ◆ యుక్త ధారయాప్ ద్వారా ఏ ప్రాంతంలో ఎప్పుడు పని చేయాలో నిర్దేశించనున్న కేంద్రం



**మాడుగుల మే 21 నవభూమి :**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టానికి కేంద్రం ప్రభుత్వ ఉసురు తీస్తు చట్టానికి తూట్లు పొడుస్తోందని ఇప్పటి వరకు పది వారాలు నుండి బిల్లులు చెల్లించకుండా కూలీల పొట్ట కోడుతుందని ఇప్పటి వరకు రాష్ట్రాల అజమాయిషీలో ఉన్న ఈ పథకం నిర్వహణ పూర్తిగా కేంద్రం చేతికి వెళ్లనుందని ఇకపై పనుల కల్పన,అంచనాల ప్రక్రియను కేంద్రమే పర్యవేక్షించనుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు 100 రోజుల ఉపాధికి గ్యారెంటీ కల్పించాలని, ఉన్న ఊళ్లోనే పనులు కల్పించాలనే డిమాండ్లు తో దేశవ్యాప్తం గా ఎన్నో పోరాటాలు వామపక్ష ప్రజా సంఘాలు ఒత్తిడితో యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకు వచ్చిందన్నారు దీనిపై 2005 లో చట్టం రూపొందించింది. ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా పనులు కల్పించేలా చేసిందని అన్నారు. ఏపీఓ, ఎంపీడీఓ లకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించి పనుల కల్పన నుంచి, బిల్లుల చెల్లింపుల వరకూ అన్నీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోనే నడిచేలా చర్యలు తీసుకుందని తెలిపారు.ఏదైనా గ్రామంలో కూలీలకు పనులు కల్పించాలంటే ఆయా గ్రామ పంచాయతీలు సామూహికంగా ఒక సంవత్సరం లో చేపట్టాల్సిన పనులను గుర్తించే వెసులు బాటు కల్పించారని తెలిపారు.దీనినే సెల్ఫ్ ఆఫ్ వర్క్ అంటారని తెలిపారు.దీనిని గ్రామ కార్యదర్శి నిర్వహించాలి.ఉపాధి హామీ చట్టం-2005 ప్రకారం గుర్తించిన పనులను గ్రామ పంచాయతీ,మండల,జిల్లా పరిషత్ తీర్మానాల అనంతరం మంజూరు చేయాలి. ఇప్పటి వరకూ ఇదే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన యాప్ తో ఇవన్నీ కనుమరుగు కానున్నాయని తెలిపారు.ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా కేంద్రం తన ఆధీనం లోకి తీసుకునేందుకు యుక్త ధార పేరిట సరికొత్త మొబైల్ యాప్ తీసుకోస్తుందనీ అన్నారు.దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉపాధి



హామీ పనులను తన అజమాయిషీలో నిర్వహించేందుకు కేంద్రం సర్వం సిద్ధం చేసిందని తెలిపారు.ఏ రాష్ట్రంలో ఎలాంటి పనులు జరుగుతున్నాయి, ఏ ప్రాంతం లో ఏ పని ఎప్పుడు పెట్టాలి,అంచనాలు ఎలా వేయాలి,బిల్లులు చెల్లింపులు ఎలా జరగాలనే అంశాలన్నింటినీ ఈ యాప్ ద్వారా ఢిల్లీలో కూర్చునే కేంద్ర ప్రభుత్వ అధికారులు నిర్ణయించే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఆర్థిక సంవత్సరం మొత్తానికి అవసరమైన లేబర్ బడ్జెట్‌కు ఆమోదం తెలుపుతుందని అన్నారు.కూలీలు చేయాల్సిన పనులన్నీ కేంద్రమే గుర్తించి పనులు చేపట్టిన కూలీలకు కేంద్రమే నేరుగా బిల్లులు చెల్లిస్తుందని అన్నారు.యుక్తధార మొబైల్ యాప్ వినియోగం ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు.తోలి దశలో జిల్లా వ్యాప్తంగా మండలానికో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం రెండో దశలో జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ దీనిని అమల్లోకి తెస్తుందని అన్నారు.ఇప్పటికే రాష్ట్రంలో మోడల్ గ్రామాలగా ఎంచుకోని పనులు చేయిస్తుందని తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో ఉపాధి పథకం ద్వారా కేటాయించే మేటిరియల్ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మురుగు కాలువలు, ఇతర భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని తెలిపారు.ఈ యాప్ ద్వారా కేంద్ర పర్యవేక్షణ మొదలైతే భవిష్యత్తులో ఈ పనులన్నీ చేసే వీలుండదని అన్నారు. ఈ పథకం లో పని చేస్తున్న ఉద్యోగులు ఎవరి పర్యవేక్షణలో విధులు నిర్వహించాలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ఏమిటనే ప్రశ్నలు తలెత్తు తున్నాయని తెలిపారు.అయితే అవినీతి నిర్మూలనకే ఈ యాప్ తెచ్చామని కేంద్రం గొప్పలు చెప్పుకుంటుందని తెలిపారు.అవినీతి నిర్మూలించాలంటే దానికి తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలే తప్ప కేంద్రం ఆధీనంలోకి తీసుకోవడమేమిటని ప్రశ్నించారు. దీని వలన పనుల కల్పన పూర్తిగా తగ్గి పోతాయని తెలిపారు.ఈ యాప్ వలన ఉపాధి హామీ పథకం పై రాష్ట్రాలు తమ హక్కులను పూర్తిగా కోల్పోవడం జరుగుతుందని అగ్రహారం వ్యక్తం చేసారు.ఇప్పటికే దేశవ్యాప్తంగా బిల్లులు చెల్లింపులు చేయక పోవడం నిదులు కోరత విదించడం వంటి చర్యలకు పూనుకుంటుందని తెలిపారు.ఇప్పుడు కోత్త మెలుకవలు పెట్టి ఉపాధి ఉసురు తీయాలని చూస్తుందని వెంటనే పది వారాలుగా చేల్లించని భకాయిలు వెంటనే చేల్లించాలి దీనిపై కూలీలను ఎక్కడి కక్కడ కూడా పెద్ద ఎత్తున గట్టిగా ఆందోళన చేస్తామని వెంకన్న స్పష్టం చేశారు.

# కార్యకర్తల బలమే టిడిపి పార్టీకి అండ

మంత్రి గొట్టిపాటి రవికుమార్



**నరసరావుపేట, మే 21(నవభూమి)** తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, టీడీపీ 43 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిలబడిందని గుర్తుచేశారు.వైసీపీ రౌడీ మూకలు దారుణంగా హత్య చేసిన తోట చంద్రయ్య కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి అండగా నిలిచామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పల్నాడులో వేలాది టీడీపీ కుటుంబాలను గ్రామాల నుంచి తరిమి కొట్టగా, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారిని తిరిగి తీసుకొచ్చి ఆర్థిక సహాయం అందించామని వివరించారు. కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సాగుతుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కేవలం 9 నెలల్లోనే అధికారం చేపట్టి రికార్డు సృష్టించిన ఘనత టీడీపీకే చెందుతుందన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు సమాన ఆస్తి హక్కు వంటి విప్లవాత్మక చట్టాలు తీసుకొచ్చిన ఎన్టీఆర్ దే అన్నారు. కోటి మంది సభ్యత్వం కలిగిన ఏకైక ప్రాంతీయ పార్టీ టీడీపీ అని ఆయన పునరుద్ఘాటించారు.కార్యకర్తల సంక్షేమం లక్ష్యంగా చంద్రబాబు అనేక పథకాలను చేపడుతున్నారని, గోదావరి జలాలను పట్టిసీమ ద్వారా కృష్ణా జిల్లాకు తీసుకొచ్చిన ఘనత కూడా చంద్రబాబుదేనని మంత్రి వివరించారు. కార్యకర్తల కుటుంబాలకు రూ. 5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నారని తెలిపారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు నిలబడి, టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చిన కార్యకర్తలను మంత్రి గొట్టిపాటి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,ఎమ్మెల్యే బండారు శ్రావణి





**అనంతపురం మే 21 నవభూమి :**అనంతపురం పార్లమెంట్ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు.లబ్ధిదారుల వివరాలు : సింగనమల మండలం సలకం చెరువు గ్రామానికి చెందిన కంపరాజు శ్రీనివాస్ లకు ప్రభుత్వం నుంచి మంజూరైన 6 లక్షల రూపాయల చెక్కును ఎంపీ ఎమ్మెల్యే అందజేశారు. గార్లదిన్నె మండలం పెనకచర్ల గ్రామానికి చెందిన కురువ నాగమ్మకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ?77,063/- ఎమ్మెల్యే ఎంపీ అందజేశారు.ఉరవకొండ మండలం ఉదిరిపికొండ గ్రామానికి చెందిన బోయ వన్నూరప్ప మరణించడంతో వారి కుటుంబానికి ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును1,25,550/- ఎంపీ అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ , ఎమ్మెల్యే మాట్లాడుతూ, లబ్ధిదారులకు ఈ ఆర్థిక సహాయం వారి కుటుంబ అవసరాలను తీర్చడంలో కొంతైనా ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి సి సి చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి , రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసా నాయుడు, మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల గ్రీవెన్స్ సెల్‌లో తాండ్ర

**బాపట్ల – నవభూమి :**మాజీ సైనికుల సమస్యలను పరిశీలిస్తున్న రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పరిశీలించారు మాజీ సైనికుల కోసం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ లో వివిధ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తాండ్ర సాంబశివరావు తెలిపారు.



## ఎండా పోయి.. వాన వచ్చే ధాం ధాం



**కాకినాడ-నవభూమి :**ఒక పక్క తీవ్ర ఎండలు.. భరించలేని వేడి.. ఉక్కబోతతో అల్లాడుతున్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రజలకు మంగళవారం కురి సిన భారీ వర్షాలు ఉపశమనం కలిగించాయి. తెల్లవారుజాము నుంచీ రోజంతా అనేకచోట్ల ఓ మోస్తరు నుంచి కుండపోతగా వానపడడంతో జనం ఊపిరిపీల్చుకున్నారు. గడచిన కొన్ని వారాలుగా ఉమ్మడితూర్పుగోదావరి జిల్లాలో అడపాదడపా వర్షాలు కురుస్తున్నాయి. కాక పోతే ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టి సాయంత్రానికి చినుకులు పడుతున్నాయి. దీంతో రోజులో సగం ప్రజలు వేడి, ఉక్కబోతతో నరకం చూస్తున్నారు. అయి తే సోమవారం అర్ధరాత్రి ఒక్కసారిగా వాతా వరణం మారింది.అర్ధరాత్రి నుంచి మంగళవా రం మధ్యాహ్నం వరకు ఏకధాటిగా వాన కురి సింది. కొన్నిచోట్ల అయితే మంగళవారం ఉద యం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వానలు పడ్డాయి. దీంతో రోజంతా ఎండమా యమై చల్లని వాతావరణం కొనసాగడంతో జనం ఉపశమనం పొందారు. కాకినాడ నగరంలో భారీ వర్షం పడడంతో మెయిన్ రోడ్డు, మసీదుసెంటర్, లోతట్టు ప్రాంతాలన్నీ మోకా ల్లోతు నీటిలో మునిగాయి.అనేక ఇళ్లల్లోకి సైతం నీరు వచ్చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కాకి నాడ నగరంలో ఏకంగా 7.2 సెంటీమీటర్ల వర్ష పాతం నమోదైంది. కరప మండలంలో ఏక ధాటిగా వానపడడంతో రాష్ట్రంలోనే అత్యధి కంగా 6.5 సె.మీ వర్షపాతం నమోదైంది. భారీ వర్షం ధాటికి అనేక రహదారులు మునిగా యి. పంటచేలల్లోకి నీరు వచ్చి చేరింది. కాకి నాడ రూరల్‌లో 5.5 సెం.మీ. నమోదైంది. కోన సీమ జిల్లాలోని మండపేటలో అతి తక్కువ వ్యవధిలో 4.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారం

**టిడిపి నాయకులు కార్యకర్తలతో హోరెత్తిన ప్రమాణస్వీకారం**

**పాల్గొన్న వందలాదిమంది నాయకులు కార్యకర్తలు**





**దెందులూరు మే 21 నవభూమి :**దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ బాబు దెందులూరు నియోజకవర్గ పరిశీలకులు చెన్ను గాంధీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి దెందులూరు అవసరాల మార్కెట్ కమిటీ చైర్మన్గా గారపాటి రామసీత , డైరెక్టర్లుగా పలువురు ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో మడల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు, దెందులూరు క్లస్టర్ ఇంచార్జీలు గారపాటి కొండయ్య చౌదరి బొడ్డేటి మోహన్ బాబు, ఇప్పిలి వెంకటేశ్వరరావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ బాబు, యలమర్తి శీను బాబు, పెనుబోయిన మహేష్ యాదవ్, పలువురు నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ను ఘనంగా సన్మానించారు. మండల పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు

## జడ్పీ చైర్ పర్సన్ ఛాంబర్‌లో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఫోటో



**అనంతపురం మే 21 నవభూమి :**అనంతపురం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ఛాంబర్‌లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటో ఉండటంపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ ఇవాళ జడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎంఎస్ రాజు, అమిలినేని సురేంద్రబాబు హాజరయ్యారు. వారు అటుగా వెళ్తుండగా జడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ చాంబర్లో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఫోటో ఉండటాన్ని గుర్తించారు. అదే సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఫోటో స్టోర్ రూమ్ పక్కన ఉంచడంపై ఎమ్మెల్యేలు దగ్గుపాటి, ఎమ్మెస్ రాజులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే జెడ్పి డిప్యూటీ సీఈఓని పిలిపించి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ నిబంధన ప్రకారం మాజీ ముఖ్యమంత్రి ఫోటో పెడతారని దగ్గుపాటి ప్రశ్నించారు. వెంటనే అక్కడ జగన్మోహన్ రెడ్డి ఫోటో తీసి వేయించారు. జడ్పీ ఛాంబర్ నందు సీఎం చంద్రబాబు ఫోటోలు పెట్టించారు. ప్రభుత్వం మారి 11 నెలలు గడుస్తున్నా ఇంకా కొంతమంది అధికారులు వైసిపి అధికారంలో ఉందన్న భ్రమలో ఉన్నారని ఆ మత్తు నుంచి తేరుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఇకపై ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయినా కనిపిస్తే ఈసారి కచ్చితంగా చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్, డిప్యూటీ మేయర్ ఛాంబర్ల నందు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ ఏర్పాటు చేసారు.

## అద్దంకి మినీ మహానాడుకు సర్వం సిద్ధం.. నేడు కార్యకర్తల పండుగ :

**మహానాడుకు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావాలి: మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**అద్దంకి, మే 21 (నవ భూమి)**తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి మినీ మహానాడుకు అద్దంకి సర్వం సిద్ధమైంది. గురువారం ఉదయం 10 గంటలకు నాగులపాడు రోడ్డులోని కామేపల్లి కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరగనుంది. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఈ మేరకు వెల్లడించారు. నియోజకవర్గం పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అన్న నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ఈ ఏడాది కడపలో రాష్ట్ర స్థాయి మహానాడు నిర్వహించనున్న నేపథ్యంలో, క్షేత్రస్థాయిలో కార్యకర్తలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో నియోజకవర్గ స్థాయిలో ఈ మినీ మహానాడును ఏర్పాటు చేసినట్లు మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ఈ మహానాడును తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పండుగలా జరుపుకోనున్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పలు కార్యక్రమాలను చేపట్టనున్నారు. చిరు వ్యాపారులకు అండగా నిలిచేందుకు 150 తోపుడు బండ్లను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. అంతేకాకుండా, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రి బిల్లుల కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న 100 మందికి రూ. 60.55 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేయనున్నారు.




### యోగాతో ప్రతి ఒక్కరూ

## సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందాలి

**కలెక్టర్ మహేష్ కుమార్**







**అమలాపురం మే 21 (నవభూమి ప్రతినిధి):** ప్రపంచానికి భారతదేశం యోగాను అందించి సమ కాలీన జీవన, ఆరోగ్య సమస్యలకు సమగ్ర పరిష్కారమార్గం చూపిందనియోగాతో ప్రతి ఇంట్లోనూ ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. స్థానిక కలెక్టరేట్ నందు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన "యోగాంధ్ర-2025 "ను పురస్కరించుకొని నెలరోజుల పాటు నిర్వ హించే కార్యక్ర మాలకు. బుధవారం శ్రీకారం చుట్టి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి యోగాసనాలు వేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలాది సంవత్సరాల భారతీయ వారసత్వమైన యోగా విశిష్ట ప్రక్రియను ప్రతి ఇంట్లో అను సరించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలన్నారు. యోగాభ్యా సన ప్రయోజనాలపై వెల్లడైన శాస్త్రీయ ఆధారాల కారణం గా ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందన్నారు. ఐక్యరాజ్యసమితి నిర్ణయం మేరకు జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా జరుపు కుంటున్నారన్నారు.ప్రతి కుటుంబం లోనూ యోగా భ్యాస%శీ% జీవనశైలిలో ఒక భాగంగా అలవర్చుకోవాలని వ్యాయామం మన తెలివితేటలు, జ్ఞానం పెరగ డానికి .మన మెదడును మనమే నియంత్రణ చేసుకునే ప్రక్రియన్నారు.ఒక భూమి కోసం ఒక ఆరోగ్యం కోసం ఇతివృత్తంతో యోగా కార్యక్రమాలు చేపట్టాల న్నారు ఆరోగ్యకరమైన ప్రపంచ సాధన యోగా ద్వారా సాకారం అవు తుందన్నారు. జూన్ 21న జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి మాట్లాడుతూ యోగా శారీరక మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సును సాధించడానికి చక్కటి మార్గమన్నారు. యోగా మనసు శరీరం ఆత్మలను కలిపే ఒక ప్రక్రియనీ ,శ్రేయస్సు సమతుల్యత ను ప్రోత్స హిస్తుందన్నారు. యోగ సాధన వల్ల బహుళ ప్రయో జనాలు ఆరోగ్యపరంగా సమకూ రతాయన్నారు. యోగ ప్రక్రియ వ్యాయామం శ్వాసక్రియ, ధ్యానం అనే మూడు ప్రధాన అంశాల పై ఆధారపడి ఉంటుందన్నారు. యోగా క్రమం తప్పకుండా సాధన చేస్తే శారీరక మానసిక భావోద్వేగ శ్రేయస్సును సాధిం చడానికి శక్తివంతమైన అధునాతన క్రమశిక్షణగా మారుతుందన్నారు. మే 27న మాస్ ర్యాలీ ప్రజా ప్రతినిధు లతో నిర్వహి స్తారని మే 28న మండల స్థాయిలో ర్యాలీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తాసిల్దార్లతో నిర్వహి స్తారని జూన్ 4న మున్సిపల్ గ్రామస్థాయి లో ర్యాలీలు ఉంటాయ ని, జూన్ 5 నుండి 14 వరకు స్వయ%శీ% సహాయక సంఘాలు స్టూడెంట్స్ యూత్ సీనియర్ సిటి జన్స్ కు శిక్షణ కార్యక్ర మాలు ఉంటాయని అదేవిధంగా యోగ సాంగ్స్ పెయింటింగ్స్ పై పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు జూన్ 21న ప్రధాన చేయడం జరుగుతుందన్నారు. యోగ రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తుందన్నారు వృద్ధాప్యంలో వచ్చే కీళ్ల నొప్పులు ఎముకల వ్యాధి వంటి సమస్య లను నివారించడంలో సహాయ పడుతుందన్నారు. ఆధునిక జీవనశైలిలో యోగాను రోజువారి దినచర్యలో భాగం చేసుకోవడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చున న్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రసాద్, డిఆర్ఓ రాజకుమారి, యోగ మాస్టర్ దుర్గాప్రసాద్, ఓం శాంతి ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొ న్నారు..

## కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వాల్సిందే

◆ **ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం డిమాండ్**



**దెందులూరు మే 2 నవభూమి :**కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం డిమాండ్ చేసింది.ఏలూరు అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ అధ్యక్షతన బుధవారం సాయంత్రం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రిటైర్డ్ డిజిపి ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోకో రైతులు సంఘటితంగా, ఐక్యంగా గత మూడు నెలలుగా రైతులు ఉత్పత్తి చేసిన కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర కోసం పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తున్నారని చెప్పారు. ఈనెల 15,17 తేదీల్లో ఏలూరు సమీపంలోని సోమవరప్పాడు జాతీయ రహదారి వద్ద గల మోండలీజ్ కంపెనీ వద్ద చేసిన మహాధర్నా, దీక్షలను రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈనెల 23వ తేదీన ఏలూరు కలెక్టరేట్ చర్చలకు పిలవడాన్ని ఆహ్వానిస్తున్నామని చెప్పారు. కంపెనీలు, ట్రేడర్లుతో రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్న చర్చల సందర్భంగా అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా రైతుల అమ్ముకుంటున్న గింజల ధరలకు లింకేజీ చేసి ఫార్ములా రూపొందించి ధర కల్పించి కోకో రైతులను ఆదుకోవాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటివరకు కంపెనీలు, ట్రేడర్లు కొనుగోలు చేసిన కోకో గింజలకు కూడా అంతర్జాతీయ మార్కెట్ ధర వర్తింపజేసి వ్యత్యాసపు ధర చెల్లించాలన్నారు. రైతుల నుండి కోకో గింజలు సక్రమంగా కొనుగోలు చేయకుండా కంపెనీలు చేస్తున్న మోసాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. విదేశీ కోకో గింజలు దిగుమతులు వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. కోకో గింజలు కొనుగోలు, ధర సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు సింహాద్రి గోపాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్ల వెంకట సుబ్బారావు, పానుగంటి అచ్యుతరామయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శులు గుదిబండి వీరారెడ్డి, కొసరాజు రాధాకృష్ణ, ఉప్పల కాశీ,రాష్ట్ర కమిటీ సభ్యులు కోనేరు సతీష్ బాబు, పాలడుగు నరసింహారావు, అయ్యగారి శ్రీనివాసరావు, గుర్రం మాధవ మరియు వివిధ జిల్లాల నుంచి వచ్చిన కోకో రైతులు, పెదవేగి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పరిధి ఆయిల్ పామ్ రైతుల సంఘం అధ్యక్షులు ఉండవల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

### వంద పడకల నూతన భవనాన్ని

## ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ

◆ పద్మశ్రీ మాచాని సోమప్ప తర్వాత బీవీ మోహన్ రెడ్డి అభివృద్ధి చేశారు ◆ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

◆ క్రిటికల్ కేర్ తో పాటు గుండె వైద్యులను అందుబాటులోకి తెస్తాం ◆ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు కేంద్రానికి ప్రతిపాదన





**ఎమ్మిగనూరు, మే 21 (నవభూమి న్యూస్):**రూ. 13 కోట్ల నిధులతో నిర్మించిన 100 పడకల నూతన భవనాన్ని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి చేతులు మీదుగా అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దసంకల్పంతో మాచాని సోమప్ప స్థలాలు ఇస్తే ఎమ్మెల్యేగా, మంత్రిగా బీవీ మోహన్ రెడ్డి అభివృద్ధిని చేశారని గుర్తు చేశారు. ఆయన చేసిన అభివృద్ధి నేటికీ కంటికి కనబడుతూనే ఉందన్నారు. నాడు 30 పడకల ఆస్పత్రికి ప్రారంభమై నేడు వంద పడకల ఆసుపత్రిగా నా చేతుల ద్వారా ప్రారంభించడం సంతోషకరంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశీర్వాదంతో నాబార్డ్ నిధులు కింద ఈ ఆసుపత్రి నిర్మాణానికి 13 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. 2014-19లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు చేయించడం జరిగిందని, అయితే గత వైసిపి ప్రభుత్వం కేవలం శిలాఫలకం మార్చారు తప్ప నిర్మాణం చేపట్టకుండా వైసీపీ కాలయాపన చేసిందని విమర్శించారు. పద్మశ్రీ మాచాని సోమప్ప తర్వాత ఎమ్మిగనూరు అభివృద్ధి చేసింది నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఆసుపత్రికి క్రిటికల్ కేర్ అతి త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చి, అత్యవసర వైద్య సేవలకు అందించేందుకు వీలు ఉంటుందన్నారు. అలాగే గుండె వైద్య నిపుణుల డాక్టర్లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే కర్నూల్ - మంత్రాలయం వయా ఎమ్మిగనూరు రైల్వే లైన్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానని, అలాగే ఎమ్మిగనూరు - కర్నూల్ నేషనల్ హైవే నిర్మాణానికి పట్టుదలతో ఉన్నామన్నారు. అలాగే బైపాస్ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సీఎం చంద్రబాబు ఆశీర్వాదంతో కేంద్ర ప్రభుత్వానికి వారం రోజుల్లోనే డివో లేఖను అందించేందుకు ఢిల్లీకి బయలుదేరుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మిగనూరు అభివృద్ధి గురించి ఇతర ప్రాంతాల వారు చర్చించే విధంగా చేసి చూపెడతానని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు ఆసుపత్రి డెలివరీస్ లో రాష్ట్రంలో మొదటి స్థానం రావడం పట్ల వైద్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ శ్రీనివాసులు, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, ఆసుపత్రి సూపర్డెంట్ సుధా, వైద్యులు మల్లికార్జున, బాలాజీ, చిరంజీవి, భార్గవ్, సమీరా, హెచ్ డి సి సభ్యులు వాల్మిక రామకృష్ణ నాయుడు, సురేష్ చౌదరి, అంబేద్కర్, కమిషనర్ గంగిరెడ్డి, వైద్య సిబ్బంది విష్ణు, దొరబాబు, పార్టీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిరోజు 2వేల మందికి సర్వజనాస్పత్రిలో చికిత్సలు అందుతున్నాయి

**ఆస్పత్రికి వచ్చిన ప్రతి రోగికి చికిత్సలు అందుతున్నాయి**

**జెడ్పి సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంత పురం మే 21 నవభూమి :** అనంతపురం సర్వజన ఆస్పత్రిలో ప్రతిరోజు 2వేల మందికి పైగా ఓపి సేవల అందుతున్నాయని అనంతపురం మర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజులతో కలిసి ఆయన పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు గురించి ఒక జడ్పిటిసి ప్రస్తావించగా దీనిపై దగ్గుపాటి సమాధానం ఇచ్చారు. 560 పడకలుగా ఉన్న ఈ ఆస్పత్రిలో 12 వందల మంది ఇన్ పేషెంట్లు ఉన్నారని చెప్పారు. రోజుకు 2 వేలు వరకు తక్కువ కాకుండా ఓపిలు చూడడం జరుగుతోందని, తాము హాస్పిటల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని, గత నాలుగైదు నెలల నుంచి ఆస్పత్రి గాడిలో పడిందన్నారు. జిజిహెచ్ కు వచ్చిన ప్రతి రోగికి తగిన చికిత్స అందించి పంపిస్తున్నారన్నారు.

## వర్షం పడితే చెరువుగా మారుతున్న రోడ్డు

**వాహనాలు రాకపోకలు అంతరాయం**





**అమలాపురం. మే20.నవభూమి:**అంబెద్కర్ కోనసీమజిల్లా కిత్తనచెరువు పంచాయితీ గ్రామం మీదుగా రెండు ప్రధాన రోడ్ మార్గాలకు అనుసందానంగా ఉన్న బి టి రోడ్ పూర్తిగా పాడై ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షం వస్తే రోడ్ చెరువును తలపించే విధంగా మారుతుంది. ఈ రోడ్ మార్గం గుండా నిత్యం ప్రయాణీకుల రద్దీ బారీగా వుంటుంది. జిల్లాలో అన్నిగ్రామాలకు అందుబాటుగా ఈరోడ్ మార్గం ఉన్నందున పరిసర ప్రాంతాలకు చేందిన ప్రజలు ఈ మార్గం ద్వారా ప్రయాణిస్తారు. స్వర్గీయ వై యస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్య రావు ఈ రోడ్ నిర్మాణానికి అంకురార్పణ చేసారు. అప్పటినుండి ఈ రోడ్ ను పట్టించుకున్న నాధుడే లేకపోవడంతో రోడ్ మధ్యలో దిగబడి పోవడంతో కొద్ది పాటి వర్షం పడినా చెరువుగా మారిపోతుంది . ఇటివల కురిసిన వర్షాలు కారణంగా నీటితో నిండి పోవడంతో ఆగ్రామ సర్పంచ్ భర్త రోడ్ పై నీరు కాలువలోకి పోయేందుకు తవ్వి ప్రయాణీకులు నడిచి వెళ్లేందుకు పనులు ప్రారంభించారు. రోడ్ దుస్థితి ని ఎమ్మెల్యే దృష్టి కి తీసుకు వెళ్లినట్టు సర్పంచ్ కుంచే దుర్గ తెలిపారు బి టి రోడ్ కావున అధికారులు స్పందించి ఈరోడ్ నిర్మాణం చేపట్టాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

## 24న జరిగే టీడీపీ మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సవిత,

**మాజీ మంత్రి డాక్టర్ పల్లె ,జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజినప్ప**



**అనంత పురం మే 21 నవభూమి :**పుట్టపర్తి మండలం కప్పలబంద వద్ద జిల్లా టీడీపీ కార్యాలయంలో ఈనెల 24 న నిర్వహించే జిల్లా టీడీపీ మహానాడు ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి సవితమ్మ తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప,%జ%కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ ,ఇతర టీడీపీ నాయకులు బుధవారం టీడీపీ జిల్లా కార్యాలయాన్ని పరిశీలించారు. టిడిపి జిల్లా మహనాడు కార్యక్రమాన్ని తొలి సారి సత్యసాయి జిల్లాలో నిర్వహించబోయే స్థలాన్ని వారు పరిశీలించి తగు సూచనలు సలహాలు అందించారు ,జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి సవితా ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప కోరారు. ఈ కార్యక్రమంలో సామకోటి ఆది నారాయణ, బోయ రామాంజనేయులు , విజయ్ కుమార్ ,శ్రీరామ్ రెడ్డి ,పుల్లప్ప ఆదినారాయణ రెడ్డి , మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ , సాలెక్క గారిశ్రీనివాసులు , శ్రీ రామ్ నాయక్ బొమ్మయ్య , రామారావు, లక్ష్మీపతి , గంగన్న ,టీడీపి నాయకులు కృష్ణ మోహన్ నాయుడు గారు ,తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
9 విజయవాడ గురువారం 22,మే,2025

# సీఎం చొరవతో కేబినెట్ ఆమోదం



**రాజమహేంద్రవరం-నవభూమి:** :ప్రభుత్వం మారింది.. తెలుగుకు వెలుగొచ్చింది.. రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయం ఏర్పాటుకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించింది. నోటిఫికేషన్ జారీకి ఆమోదం తెలిపింది. రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటకు మార్గం సుగమమైంది. గోదావరి ప్రజల కోరిక తీరింది. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో తెలుగు విశ్వవిద్యాల యం ఉనికి కోల్పోయింది. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న విశ్వవిద్యాలయం పేరు మార్పుతోపాటు, ఏపీలోని తెలుగు వర్సిటీకి సంబంధించిన మూడు పీఠాల నిర్వహణ అధ్వాన మైంది. 2016 వరకూ ఇక్కడ అన్ని కోర్సులు జరిగాయి. బొమ్మూరులోని తెలుగు పీఠంలో 2024- 25 నుంచి మొత్తం అడ్మిషన్లు ఆగిపోయాయి. ఈ నెల 3వ తేదీన ఎంఎ తెలుగు చివరి బ్యాచ్ పరీక్షలు పూర్తవడంతో ఈపీఠం ఉనికి ప్రశ్నార్థక మైంది. ఈ పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం శుభవార్తను అందిం చింది.దీంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. తెలుగు భాషకు, తెలుగు సాహిత్యానికి, తెలుగు కళలకు పూర్వ వైభ వం వస్తుందనే అభిప్రాయం చిగురించింది. ఇక్కడ ఉద్యోగు లకు జీతాలు రాని పరిస్థితి ఉంది. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఓఎస్డీని నియమించి జీతాలు ఇస్తున్నారు.1986లో ఆరంభించిన ఎన్‌టీఆర్..తెలుగు సాంస్కృతిక, సాహిత్య వైభవం విరజిల్లిన ప్రాంతం రాజమహేంద్రవరం..ఈ నేపథ్యంలో 1986 ఏప్రిల్‌లో తెలు గుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్‌టీఆర్ తెలుగు భాషను ప్రోత్సహించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌లో ఉన్న తెలుగు విశ్వవిద్యాలయంలోభాగంగా బొమ్మూరులో పొట్టి శ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయ పీఠం ఏర్పాటుకు స్వయం గా శంకుస్థాపన చేశారు.

# జిల్లా అభివృద్ధికి సమష్టిగా పనిచేయాలి

### మంత్రి కొలుసు పార్థసారథి

**బాపట్ల-నవభూమి :** బాపట్ల జిల్లా అభివృద్ధి బాటలో పయనించడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి, సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. జిల్లా అభివృద్ధి మండలి సమీక్షా సమావేశం స్థానిక కలెక్టరేట్ లోని విసి హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. జల వనరులు, వ్యవసాయ, జాతీయ ఉపాధి పథకం, పర్యాటక రంగం తదితర అంశాలపై సమీక్ష సాగింది. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంతో పనిచేయాలని అధికారులకు జిల్లా ఇన్చార్జి మంత్రి మార్గ నిర్దేశం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. పొరుగు జిల్లాల కంటే మరింత అభివృద్ధి సాధించాలనే పోటీ తత్వంతో అధికారులు పనిచేయాలన్నారు. గడిచిన ఏడాదిలో జరిగిన అభివృద్ధి, వివిధ రంగాలలో ఆర్థిక వృద్ధిపై అధికారులు నివేదిక సిద్ధం చేయాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగడం మాని, మీ ఇంటి నుంచి ప్రభుత్వ సేవలు పొందే విధానంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. తద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. వేసవికాలం ముగిసే వరకు తాగునీటి సమస్య రానివ్వరాదని, ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి తీరువా కు వడ్డీ ని ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ మేరకు డీఆర్సీలో కమిటీ ఆమోదించి తీర్మానం చేసినట్లు ప్రకటించారు. జిల్లా జి ఎస్ డి పి పెంచడమే లక్ష్యంతో అధికారులు పనిచేయాలన్నారు. పంట కాల్వల పూడికతీత, మరమ్మతు పనులు వర్షాలు రాకముందే పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదేశించారు. మార్చిలోగా టెండర్లు పూర్తి చేసి, వేసవిలోగా పనులు ముగించాలని గతంలో ఆదేశించినప్పటికి నేటికీ టెండర్లు ప్రక్రియలోనే ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాలు మొదలవుతుంటే పనులు ఎప్పుడు చేస్తారు, ఏలా పూర్తవుతాయి. పంట కాల్వల మరమ్మతు పనులు నామమాత్రంగా నిర్వహించి బిల్లులు పెట్టుకోవడానికా అంటూ అధికారులను నిలదీశారు. ఆ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సంవత్సరంలో వర్షాలు ముందుగా వచ్చే అవకాశం ఉందన్నారు. సాగునీరు విడుదలకు సిద్ధంగా ఉండాలి, ముందస్తుగా పంటల సాగుకు రైతులను సమాయత్తం చేయాలన్నారు. ఎత్తిపోతల పథకాలు పునరుద్ధరించడానికి అంచనాలు నవీకరించాలన్నారు. తయారుచేసిన అంచనాల ప్రతిపాదనలపై నివేదిక ఇవ్వాలన్నారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంతో ఇంజినీర్లు సహకరించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద గత ఏడాది రూ.20 కోట్ల నిధులు మురిగిపోవడంపై అధికారులను నిలదీశారు. పేద ప్రజలకు పనులు కల్పించలేకపోవడం, జిల్లాకు నష్టం జరగకుండా అధికారులు ప్రణాళికతో పనిచేయాలన్నారు. అత్యధికంగా ఉపాధి పనులు చేపట్టాలి, కూలీలకు విస్తృతంగా పనులు కల్పించాలన్నారు. పొగాకు పంట అధికంగా సాగు చేయాలని కంపెనీలు ఒత్తిడి చేసి, దిగుబడి వచ్చిన తర్వాత రైతులను వదిలేయడం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లాలో రైతులు పండించిన పొగాకు పంటను మొత్తం సదరు కంపెనీలు కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సాగులో కంపెనీల భాగస్వామ్యం ఉన్నందున రైతులకు నష్టం జరగకుండా ఖచ్చితంగా కొనుగోలు చేపించే బాధ్యత అధికారులపై ఉందన్నారు. కనీస ధరలు కల్పించకుండా రైతులను బ్లాక్ మెయిల్ చేస్తే కంపెనీలపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల నుంచి నీటి తీరువా కు వడ్డీ ని వసూలు చేయరాదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. తక్షణమే వడ్డీ రాయితీని అమలు చేయాలన్నారు. రైతుల నుంచి కేవలం నీటి పన్ను మాత్రమే వసూలు చేయాలని స్పష్టం చేశారు. చెరువుల పూడికతీత పనులలో భాగంగా చెరువుల కట్టలను బలోపేతం చేయాలన్నారు. వర్షాలు వచ్చేలోగా పనులను శరవేగంగా చేపట్టాలన్నారు. జల వనరులు, మైన్స్ అధికారులు





పర్యవేక్షణ ఉండాలన్నారు. గుండ్లకమ్మ నదిపై మల్లవరం ప్రాజెక్ట్ గేట్లు పూర్తిగా మరమ్మతులు చేయాలన్నారు. పనులు ఎట్టి పరిస్థితుల్లో ఆపరాదని, నిధులు తెప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఎత్తిపోతల పథకం కింద ఉన్న ప్రాజెక్టుల మరమ్మతులకు పునరుద్ధరణ ధరలతో అంచనాలపై నివేదిక పంపాలన్నారు. పమిడిమర్రు ఎత్తిపోతల పథకం అంచనాలను రూపొందించాలన్నారు. ఈ పనులు వేగంగా జరగడానికి తాత్కాలిక పద్ధతిలో సిబ్బందిని నియమించాలన్నారు. తక్షణమే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలన్నారు. ఎత్తిపోతల పథకాల పనులు వేగంగా చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్యప్రసాద్ చెప్పారు. మీరు పనులు చేయండి, నిధులు మంజూరు చేయిస్తామన్నారు. వేలాది ఎకరాల సాగు పెరగడంతోపాటు రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నీటి తీరువా వసూలులో భూమి అమ్మిన వారి పేర్లు కూడా ఆన్ లైన్ లో చూపిస్తున్నాయన్నారు. తద్వారా భూ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, వాటిని నివారించాలన్నారు. చెరువుల పూడిక తీత పనులు వేగంగా చేపట్టాలని ఆయన సూచించారు. జల జీవన్ మిషన్ కింద రూ.532.39 కోట్లు పనులు చేయకపోవడంతోనే నిధులు మురిగిపోయాయని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం



వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. 1,080 పనులు నిలిచిపోవడం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి, జిల్లా ప్రజలకు నష్టం జరుగుతుంటే అధికారులు చూస్తున్నారా అంటూ నిలదీశారు. ఉపాధి పనులు తక్కువగా చేయడం ద్వారా జిల్లాకు నష్టం వాటిల్లిందన్నారు. వేమూరు నియోజకవర్గంలో గతేడాది కేవలం 62.80 శాతం పనులు జరగడం ఏమిటని అసహనం వ్యక్తం చేశారు. బాపట్ల జిల్లాలో పర్యాటకులు పెరగడానికి పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాల సాధన దిశగా యంత్రాంగం అడుగులు ముందుకు వేస్తోందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలు, ప్రభుత్వ లక్ష్యాలను అధిగమించడానికి యంత్రాంగం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. పొగాకు సాగు చేసే సమయంలో కంపెనీలు ఒత్తిడి చేసి సాగు విస్తీరణం పెంచాయన్నారు. ఇప్పుడు కొనుగోలు చేయకుండా ఉంటే అలాంటి కంపెనీలపై క్రిమినల్ కేసులు పెట్టే అంశాన్ని పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వదేశీ దర్శి- 2 కింద సూర్యలంక బీచ్ ని అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.97 కోట్లు పర్యాటకానికి నిధులు విడుదలయ్యాయన్నారు. అభివృద్ధి పనులకు టెండర్ లో పిలిచే ప్రక్రియ చేపడుతున్నామని, అభివృద్ధి చేసే అంశాలపై పిపిటి ద్వారా వివరించారు. వాడరేవు-పిడుగురాళ్ళ, గుంటూరు-నిజాంపట్నం ఓడరేవు వరకు జాతీయ రహదారులు, 216 జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. అద్దంకి రేంజ్ ఏర్పాటుకు భూసేకరణ చేపట్టామన్నారు. పొగాకు పంటను రైతుల వద్ద నుంచి కంపెనీలు కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు కోరారు. రానున్న సంవత్సరంలో ఇలాంటి సమస్య తలెత్తకుండా సాగులో నియంత్రణ ఉండేలా చూడాలన్నారు. సాగునీరు ముందుగా విడుదల అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించాలన్నారు. ఎత్తిపోతల పథకం మరమ్మతులకు అంచనాలు సిద్ధం చేయాలని చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య మంత్రిని కోరారు. వాటికి నిధులు కేటాయించి వందలాది ఎకరాలకు సాగునీరు అందించాలన్నారు. రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. చీరాల నియోజకవర్గంలో ఉపాధి పనులు అధికంగా కేటాయించి, పేదలకు ఉపాధి చూపాలని కోరారు. ఈ సమావేశంలో గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.


## ఇంటి స్థలాలు కావాలని పేదల నుంచి వచ్చిన అర్జీలు పరిశీలన

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు



**బాపట్ల - నవభూమి :** రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. బాపట్ల జిల్లాలో ఇంటి స్థలాలు కావాలని పేదల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి సమగ్ర నివేదికను ఆన్ లైన్ లో ఉంచాలని కలెక్టర్ కు సూచించారు. బాపట్లలో 50,484 ఫ్లాట్లు ఉండగా, అందులో 24,241 ఫ్లాట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హుల జాబితా పరిశీలించాలన్నారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆర్డీవోలతో వీక్షణ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడారు. బాపట్ల జిల్లాలో నమోదైన 22 ఎ కేసుల వివరాలను తెలుసుకుని సంబంధిత దస్త్రాలను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. ప్రస్తుత 108 కేసులు గుర్తించగా వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు. పెండింగ్ కేసులు తక్షణమే పరిష్కరించాలన్నారు. 25 మండలాలలో రెవిన్యూ రికార్డ్ రూములు లేకపోతే తక్షణమే ప్రతిపాదనను పంపాలని ఆదేశించారు. ఇంటి స్థలం కావాలని వచ్చిన దరఖాస్తులు, అర్హులు, అనర్హులు, ప్రభుత్వ కాళీ భూములను గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. మందస్తుగా ప్రభుత్వ ఖాళీ భూములను గుర్తించే ప్రక్రియకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. కాళీ ఫ్లాట్లపై క్షేత్రస్థాయి పరిశీలించిన తదుపరి నివేదికలో పొందుపరచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సర్వే ల్యాండ్స్ ఏడి కనకరాజు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డిఓలు గ్లోరియా, చంద్రశేఖర్ రామలక్ష్మి, కలెక్టరేట్ ఏవో సీతారత్నం, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులలో మడ మొక్కలకు ఎటువంటి ఆటంకం ఉండకూడదు



**బాపట్ల-నవభూమి :**సూర్యలంక బీచ్ అభివృద్ధి పనులలో మడ మొక్కలకు ఎటువంటి ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. సూర్యలంక బీచ్ ని సర్వాంగ సుందరంగా తయారు చేయుటలో అధికారులకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పలుసూచనలు చేశారు. స్వదేశీ దర్శన్ 2.0 పథకం కింద బీచ్ అభివృద్ధికి భారత ప్రభుత్వం 97.52 కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. బీచ్ అభివృద్ధికి టూరిజం కార్పొరేషన్ కు 25 ఎకరాల స్థలాన్ని కేటాయించడమైనదని ఆయన అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బీచ్ లో చేపట్టే అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులను ఆరా తీశారు. అధికారులు బీచ్ లో చేపట్టే వివిధ పనులను జిల్లా కలెక్టర్ కు వివరించారు. బీచ్ అభివృద్ధిలో మడ మొక్కలకు ఎటువంటి ఆటంకం కలగకుండా పనులు చేపట్టాలని ఆయన అన్నారు. మడ అడవులు ఎక్కడ ఎక్కువగా ఉండవని ఆయన అన్నారు.మడ మొక్కల జాతి అణగారి పోతుందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన అన్నారు. ఈ మడ మొక్కలు సూర్యలంక బీచ్ నుండి నిజాంపట్నం వరకు విస్తరించి ఉన్నాయని ఆయన తెలిపారు. మడ అడవులను సందర్శించుట టూరిజం యొక్క ప్రత్యేకత అని ఆయన అన్నారు. మీరు ఏర్పాటు చేసిన జట్టిలో వెళ్తూ వారు ఆ మడ మొక్కలని తిలకిస్తారని, వాటి వలన పచ్చదనం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. కాలువకు ఇరు ప్రక్కల మడ మొక్కల అభివృద్ధిలో అటవీశాఖ సహకారంతో జిల్లా కలెక్టర్ సూచనలతో పని చేయాలన్నారు. ఆ మడ అడవిలో గిరిజనులు చేపల వేట చేస్తారని ఆయన అన్నారు. బీచ్ అభివృద్ధిలో మడ మొక్కలను తొలగించేటటువంటి ఏ పనినైనా ఆపివేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ డి.ఈ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

## జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహించడానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహించడానికి చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. బుధవారం అమరావతి సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 477 గ్రామ పంచాయతీలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనే 7 లక్షల మంది యాప్ లో వివరాలు నమోదు చేయడానికి చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయడానికి ఏ.ఎన్. ఎం, ఆశ వర్కర్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలో పర్యాటక , ముఖ్యమైన ప్రదేశాలలో మే 31వ తేదీ, జూన్ 13,19 తేదీలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకు పోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జూన్ 9వ తేదీన బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో యోగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయబో తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో సీనియర్ సిటిజనులకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామ్యంలో చేయుటకు జిల్లాలోని 4 మున్సిపాలిటీలలో ప్రత్యేక యోగ కార్యక్రమాలను చేయబోతున్నట్లు తెలిపారు. గురువారం రోజు యోగాంధ్ర డివిజన్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అన్నదాతలకు...అండగా కూటమి ప్రభుత్వం


◆ బాపట్ల పార్లమెంట్ మహానాడులో ఎమ్మెల్యే ఏలూరి



**బాపట్ల-నవభూమి :** అన్నదాతలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రైతులు ఎవరు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంటు అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు అధ్యక్షతన పార్లమెంట్ మహానాడు కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఓ ప్రభంజనమని ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని ప్రజల కోసం ప్రజల పక్షాన తెలుగుదేశం నిలిచిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అసమర్థ అరాచక పాలనకు ఎదురొడ్డి నిలిచి రాష్ట్రాన్ని కాపాడుకున్నామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. సమర్థవంతమైన ముందుచూపు అపార అనుభవం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై నమ్మకం విశ్వాసంతో ప్రజలు అఖండ మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. గత ఐదేళ్లు ఆర్థిక ఉగ్రవాది జగన్మోహన్ రెడ్డి అక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. వైసిపి ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలు దాడులు దౌర్జన్యాలు వేధింపులకు బలయ్యారని ఎమ్మెల్యే ఏలూరి వివరించారు. మచ్చలేని స్వచ్ఛమైన నాయకుడు చంద్రబాబు పాలన కోసం ప్రజలంతా ఎదురు చూశారని ప్రజలు కలలను సహకారం చేసేందుకు సీఎం చంద్రబాబు అవిశ్రాంతంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు కంకణం కట్టుకున్నారని వివరించారు. రాష్ట్రానికి మంచి చేయాలనే తపన భావితరాలకు భవిష్యత్తు ఇవ్వాలని ఆలోచన కలిగిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని పేర్కొన్నారు. ప్రపంచం నివ్రపోయేలా అద్భుత రాజధాని నిర్మాణానికి పున ప్రారంభం చేశారని, దేశంలో ఎక్కడా లేని విధంగా అమరావతి అన్ని రంగాలలో పరుగులు తీస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు పోలవరం పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అడుగులు వేస్తున్నారన్నారు. రైతన్న శ్రేయస్సు కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని సైతం త్వరలో ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనతో రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ....అదే వేగంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు నిద్రాహారాలు మాని రాష్ట్ర సమగ్రాభివృద్ధికి శ్రమిస్తున్నారని వివరించారు. బాపట్ల పార్లమెంట్ వ్యాప్తంగా ప్రజలంతా వ్యవసాయంపై జీవనం సాగిస్తున్నారన్నారు. రైతుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్నదాతలకు గత ప్రభుత్వంలో కష్టాలు చావి చూశారని, గత ఐదేళ్లలో ఏనాడు నీటి విడుదలకు షెడ్యూల్ విడుదల చేసిన దాఖలు లేవన్నారు. రైతు సమస్యలు తెలుసుకునేందుకు కాలువపై తిరిగిన మంత్రి ఎమ్మెల్యే లేరని గుర్తు చేశారు. కాలువలు ఆధునికరణ, లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మత్తులు రైతాంగానికి కావలసిన అన్ని వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులుకు అవసరమైన వ్యవసాయ యాంత్రికరణ పరికరాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రతినిత్యం పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి వ్యవసాయ మంత్రి ప్రిన్సిపుల్ సెక్రెటరీ కమిషనర్ సైతం కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ మానిటరింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు. నల్లబర్లీ పొగాకు సాగు దిగుబడి సమగ్ర సమాచారంతో ప్రభుత్వానికి నివేదిక అందించినట్లు వెల్లడించారు. రైతులందరికీ న్యాయం చేసేలా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. జిల్లాకు చెందిన మంత్రులు కమిటీలు ఉన్నారని రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి మహానాడులో ప్రత్యేక తీర్మానాలు చేయనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం బలగం అన్నారు. కార్యకర్తల సంక్షేమానికి యువనేత నారా లోకేష్ విశేష కృషి చేస్తున్నారని వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యకర్తల సంక్షేమం కోసం నిధిని ఏర్పాటు చేసి కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీ దేనన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్యకర్తల అభ్యున్నతికి ప్రజాసంక్షేమానికి పనిచేస్తామని పేర్కొన్నారు.

# ఇకపై ఎప్పుడు కావాలంటే అప్పుడే రేషన్

**కాకినాడ-నవభూమి :**ఎండీయూ వాహన సేవలకు ప్రభుత్వం మంగళం పాడేసింది.పేదలకు బియ్యం పంపిణీ పేరుతో నాలుగున్నరేళ్లు వైసీపీ సేవలో తరిం చిన వాహనాలు ఇకపై రద్ద య్యాయి. ఇన్నేళ్లు కొనసాగుతున్న దందాకు ప్రభుత్వం చెక్ పెట్టిం ది. రేషన్ బియ్యం ఇకపై రేషన్ దుకాణాల్లోనే తెచ్చుకునే వెసులుబాటు కల్పిస్తూ రాష్ట్ర క్యాబి నెట్ మంగళవారం నిర్ణయం ప్రకటించింది.అక్రమాలకు బ్రేక్ వేశారు..నెలలో తమకు కావాల్సిన సమయంలో కార్డుదారులు రేషన్‌దుకాణానికి వెళ్లి తెచ్చుకునే అవకాశం అమలవుతుండగా..గత వైసీపీ ప్రభు త్వం తూట్లు పొడిచింది. కార్డుదారులకు నరకం చూపించింది. తొలుత ఇంటింటికి బియ్యం పం పిణీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆనక మాట మార్చేసింది. ఒక కాలనీకి వెళ్లి ఈ ఎండీయూ (మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్) వాహనం సైరన్‌తో ప్రదర్శిస్తే గంటల తరబడి ఆ కాలనీ వాసులు వాహనం ఎదుట నిలబడి బియ్యం తెచ్చుకోవాల్సిన పరిస్థితికి తెచ్చింది.



ఆ రోజు వాహనం వద్దకు వెళ్లకపోతే ఆ నెల బియ్యం పోయినట్టే.ఈ వాహనం పేరుతో సదరు ఆపరే టర్లు కార్డుదారులపై రుబాబు చేసేవారు. బి య్యం ఇచ్చినట్టే ఇచ్చి అక్కడే తిరిగి కొనుగోలు చేసేవారు.ఆ బియ్యం తిరిగి వైసీపీ నేతల కను సన్నల్లో నడిచే రేషన్ మాఫియాకు ఈ వాహ నాలు తరలించేవి.ఇదే విషయాన్ని మంగళవా రం నాటి క్యాబినెట్ సమావేశంలో మంత్రులు ప్రస్తావించారు.దీంతో ప్రస్తుత ప్రభుత్వం ఈ ఎం డీయూ వాహనాలను రద్దు చేసింది.

## వెంకటేష్ ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఎప్పటికప్పుడు ఆరా

### బెంగళూరులో టిడిపి కార్యకర్త వెంకటేష్‌కు మెరుగైన చికిత్సలు

### ఖర్చుకు ఎక్కడా వెనకాడవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన



**అనంతపురం మే 21 నవభూమి :**మంగళవారం రోజు జరిగిన అనంతపురం అర్బన్ నియోజకవర్గ మినీ మహానాడులో క్షణికావేశంలో ఆత్మహత్యయత్నం చేసిన వెంకటేష్ ఆరోగ్య పరిస్థితి పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ఆత్మహత్య ప్రయత్నం తర్వాత వెంకటేష్ ను ముందుగా ప్రభుత్వాసుపత్రి ఆ తర్వాత అక్కడి నుంచి సవేరా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్సల కోసం వెంకటేష్ ను బెంగళూరుకు తరలించారు. వారితో పాటు టిడిపి నాయకులు డాక్టర్ హరిని పంపించారు. బెంగళూరులో వైద్యులతో ఎప్పటికప్పుడు వెంకటేశ్ ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీస్తున్నారు. వెంకటేష్ కు మెరుగైన చికిత్స అందాలని ఖర్చుకు ఎక్కడా వెనకాడ వద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. మరోవైపు వెంకటేష్ కుటుంబ సభ్యులతో కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ధైర్యం చెబుతున్నారు.

## ప్రధాన రహదారులు గుంతల మయం పట్టించుకోని అధికారులు

### సిపిఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ

**బాపట్ల - నవభూమి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బాపట్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో ని ప్రధాన రహదారి చాలా రోజుల నుండి పెద్ద అంబేద్కర్ బొమ్మ వద్ద గడియార స్తంభం వద్ద పాత బస్టాండ్ వద్ద ఉప్పరపాలెం గేటు వద్ద చిల్ రోడ్డు వద్ద ఇంకా అనేక చోట్ల గుంతల మయమైనదని మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని నాసిరకంగా ఉన్నచోట్లల్లా ఎక్కువ రోజులు ఉండే విధంగా సంబంధిత అధికారులు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అధికారులను,ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడిపత్తుల అశోక్, సిపిఐ నాయకులు కంచర్ల ఏసురత్నం,మురళి,జన్సన్, మామిడి బత్తుల వెంకటేశ్వర్లు, తన్నీరు ర్యాన్ తదితరులు పాల్గొన్నారు.

